# Tele consultation services started from 11th June 2020



బీబీనగర్ ఎయిమ్స్‌లో

# టెలీ కన్సల్టేషన్ సేవలు

అందుబాటులోకి తెచ్చినట్లు ఎయిమ్స్ డైరెక్టర్ వెల్లడి

కరోనా విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రజలు ఇంటి వద్దే ఉండి వైద్యుల సూచనలు పాటించి రోగం నయం చేయించుకునేందుకు వీలుగా టెలీ కన్సల్టేషన్ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫోన్ ద్వారా అనారోగ్య సమస్యను చెబితే వైద్యులు తగు సూచనలు ఇస్తారని, అవసరమైతే తప్ప ఆసుపత్రికి రావాల్సిన అవసరం లేదని అన్నారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు, శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ సేవలన్నీ జూన్ 8(సోమవారం) నుంచే అందుబాటులోకి వచ్చాయని, ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

- అబ్‌స్ట్రిక్స్, గైనకాలజీ, సీనియర్ సిటిజన్స్ హెల్త్ క్లినిక్- 08685-295020 (ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 వరకు)
- జనరల్ మెడిసిన్ 08685-295020 (మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 వరకు)
- ఆప్తమాలజీ- 08685-295030 (మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 వరకు)
- జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్ 08685-295030 (ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 వరకు)
- కరోనా- 08685-295050 (ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు)

eenadu – బీబీనగర్, న్యూస్‌టుడే



Andhra Jyothi 11/6/2020

## బీబీనగర్ ఎయిమ్స్‌లో టెలి కన్సల్టేషన్ వైద్య సేవలు

ఏయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా

బీబీనగర్, జూన్ 10: బీబీనగర్ ఏయిమ్స్‌లో టెలి కన్సల్టేషన్ ద్వారా వైద్య సేవలు అందించనున్నట్లు డైరెక్టర్ వికాస్ భాటియా బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. జూన్ మొదటి వారం నుంచి ఎయిమ్స్‌లో ఓపీ సేవలు ప్రారంభించాలని భా… వించినప్పటికీ కరోనా వైరస్ విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రత్యక్ష వైద్య సేవలకు బదు… లు టెలిఫోన్ ద్వారా ఆరు విభాగాలకు సంబంధించిన వైద్య సేవలందించాలని నిర్ణ… యించినట్లు తెలిపారు. జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్, ఆర్థోపెడిక్, అప్తమాలజీ… ఆబ్‌స్టెట్ స్ట్రిక్, గైనకాలజీ విభాగాలకు సంబంధించిన సేవలు అందుబాటులో ఉంచి… నట్లు తెలిపారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు, శనివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు వైద్యులు అందుబాటులో ఉంటారని సూచించిన సమయాల్లో వైద్యుల అపాయింట్‌మెంట్ తీసుకొని వైద్య సేవలు పొందవచ్చునన్నారు. గైనకాలజీ ఆబ్‌స్టెట్ స్ట్రిక్ట్, జనరల్ మెడిసిన్ విభాగాల సేవలు కోరేవారు 08685-295020, జనరల్ సర్జరీ ఆర్థోపెడిక్ అప్తమాలజీ విభాగాల్లో సేవలు కోరేవారు 08685-295030 నెంబర్లను సంప్రదించి వైద్యులు అపాయింట్‌మెంట్ తీసుకొని వైద్య సేవలు పొందాలని డైరెక్టర్ ప్రజలకు సూచించారు.